Reg. No. M. 3152.

8-7-49 శుక్రవారము

ESTD. 1930

# జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 27

## ఆ సేతు హిమాచల పర్యంతం

సర్దార్ పటేల్ సంస్థాన సమ్మేళనోద్యమం తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాల సమ్మేళనంతో సంపూర్తమయింది. జులై 1 తేది తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాల యూనియన్ ప్రారంభోత్సవం త్రివేంద్రంలో గంభీరంగా, ఆడంబరరహితంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవం సర్దార్ చేతులమీదుగా జరిగిపోవలసిందిగాని వృద్ధాప్యం, పరిపాలనా బాధ్యతలబరువు, అనారోగ్యం వీటివల్ల డెహ్రాడూన్లో విశ్రాంతి తీసుకోవలసి వున్నందున ఏమో యీ శుభకార్యానికి హాజరు కాలేకపోయారు.

ఈ రెండు సంస్థాల వైశాల్యం 9,155 చ. మై. జనాభా 74,92,893. ఆదాయం 18 కోట్ల రూపాయలు.

ఈ రెండు సంస్థానాలకు ఎంతో సామ్యమున్నది. రెండు సముద్రతీరప్రాంతాలై, వ్యాపారంలో వన్నెకెక్కి వున్నవి. భాషా, సాంప్రదాయాల్లో రెండూ ఒకటే. అన్నిటికంటె ముఖ్యంగా అభ్యుదయకర సంస్కరణలు ప్రవేశపెట్టడంలో, విద్యలో యీ రెండు సంస్థానాలు దక్షిణ భారతదేశ భాగాలను తలదన్నినవి. మొట్టమొదట హరిజన దేవాలయప్రవేశం చట్టబద్ధంగా చేసి చారిత్రాత్మకమైన తిరువాన్కూర్ సంస్థానాన్ని భారతదేశం విస్మరించలేదు. ఇన్ని విధాలుగా అభ్యుదయగాములుగా వెలసిన యీ కేరళ సంస్థానాలు ఏకం గావడం ఎంతో హర్షించవలసింది. మలబారుతో కలిపి యీ రెండు సంస్థానాలు తొమ్మిదవ శతాబ్దం వరకు ఏకంగానే వుండి, చేరరాజుల ద్వారా విభజింపబడి అతని సంతతికివ్వబడిందట. ఈ రెండు సంస్థానాధిపతులు ఆ సంతతివారేనట.

ఈ సమ్మేళనం అనతికాలంలోనే యితర ప్రాంతాలను చేర్చుకొని, ఐక్యకేరళంగా రూపొంది, పూర్వౌన్నత్యాన్ని పొందుతుందని అందరి ఆకాంక్ష.

దక్షిణ భారతదేశంలో విడిగా ఒక్క మైసూర్ సంస్థానం మాత్రం మిగిలియుంది. భాషా ప్రయుక్తంగా రాష్ట్రాల నిర్మాణం జరిగినప్పుడు కర్ణాటక ప్రాంతంతో, యీ సంస్థానంగూడా కలసి మహా కర్ణాటకరాష్ట్రంగా ఏర్పడే అవకాశం వుంది. అప్పుడు మైసూర్ సంస్థానాధీశుడే ఆ రాష్ట్రానికి గవర్నరుగావున్నా అభ్యంతరముండదుగాని, ముందు ఆ ఏకభాషా ప్రాంతమంతా ఏకంగావడం అవసరం. అభిలషణీయం.

# ★★ పశ్చిమ బెంగాల్ శాంతిభద్రతలపూచీ కేంద్రప్రభుత్వమైనా వహించడ మవసరం.

★

కలకత్తా సంఘటనలు దేశాన్ని కలవరపరుస్తున్నాయి. బెంగాల్ విభజనతో కలకత్తా జనాభా ఏ విధారంతలా పెరిగిపోయి వాటివల్ల వుత్పన్నమైన నివాసమస్యలు, కమ్యూనిస్టుల రహస్యవుద్యమానికి కలకత్తా కేంద్రంగావడం, బర్మా కల్లోలం యిండియా సరిహద్దులు సమీపిస్తుండడం—ఇవి నేడు అందరూ ఆందోళనపడుటకు కారణం. అధిక జనసంఖ్యతో, వలసవచ్చిన కాందిశీకులలోని అసంతృప్తిని రెచ్చగొట్టి కొన్ని సంఘాలు—వర్గాలు ప్రభుత్వంపై తిరుగుబాటుచేయించి కల్లోలాలను సృష్టించి తమ రాజకీయఆశయాలను సాధించుకోడానికి ప్రయత్నిస్తున్నవి. వాటిలో కమ్యూనిస్టుపార్టీ ముఖ్యమైంది. యిటీవల పోలీస్టేషన్లపైగూడా దాడిచేయడంగూడా మనమెరిగిందే. ఇంత ఆవేశమయస్థితిలోవున్న కలకత్తా కల్లోలిత రాజకీయాలను, ఒక కొలిక్కిచేర్చి, శాంతిసాధించడం అవసరంగదా! ఈపనిని రాష్ట్రప్రభుత్వం చేయలేకుండావుంది. ఈ అశక్తతకు కాంగ్రెసు పార్టీలో రెండువిభిన్నవర్గాలుండడమే కారణం. ఈచీలికే ఒకసంవత్సరంలోపుగ రెండుమూడు మంత్రివర్గాలు మారడానికి హేతువయింది. ఈ కాంగ్రెస్‌లోని విభేదాలు దినదినానికి ఎక్కువై పోతున్నవేగాని సామరస్యపుఆశ శూన్యమౌతున్నది. ఈ సత్యాన్ని ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్రమోహన్ ఘోష్ మొన్నటి ప్రకటనే ఋజువు పరచిందిగదా. మంత్రివర్గంలోవున్న వర్గానికి, రాష్ట్రకాంగ్రెస్‌లోవున్న వర్గాలమధ్యవున్న తీవ్రభేదాలు,



కల్లోలితమైయున్న పశ్చిమ బెంగాల్ రాజకీయాలను ఒక కొలిక్కిచేర్చను రేపు 12 తేది కలకత్తా చేరుకుంటున్న పండిట్ జవహర్లాల్ నెహ్రూ.

మొన్న కలకత్తాయెన్నికలో కాంగ్రెస్ ప్రత్యర్థి విజయానికి కాంగ్రెస్‌లోని ఒకవర్గం పాటుబడడంవరకు పోయింది. ఈ నాయకులే వ్యవహారాలన్నిటి సంగతి స్వయంగా కనుగొని, ఏదైనా పరిష్కారమార్గముందేమో వెతకడానికి పండిట్ నెహ్రూ 12 తేది కలకత్తాకు పయనమవుతున్నారు. అక్కడ మూడు రోజులు మకాం చేస్తారు.

కలకత్తా అరాచకాన్ని అణచను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించడంలేదని బాధ్యతగల కాంగ్రెస్‌వాదులు కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టుచేయడంవల్ల, పరిస్థితుల పరిశీలించి సమగ్రంగా నివేదించను కేంద్ర హోం డిపార్టుమెంటు పంపిన యిద్దరు సీనియర్ ఉద్యోగులు కలకత్తాకు పయనమైపోయారు. నెహ్రూ ప్రయాణంలోపుగ వారి రిపోర్టు ఆయనకుగూడా అందుతుంది.

కేంద్రవుపమంత్రి సత్యనారాయణ సిన్హా కలకత్తాలో పీఠంవేసివున్నారు. కాంగ్రెస్‌వాదులలోని విభేదాలు, కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీలోనివారసాద్యులు, అరాచకానికి కారణాలుయితర అన్ని విషయాలుపరిశీలించి ఆయనగూడా ఒక రిపోర్టు తయారుచేసి నెహ్రూ, పటేల్‌లకు నివేదిస్తారట.

వీటన్నిటినిబట్టి చూస్తే కలకత్తావిషయాన్ని ముందుగానే కూలంకషంగా తెలుసుకొని, తుది పరిష్కారానికిమాత్రం నెహ్రూజీ పోతున్నట్లు స్పష్టమవుతున్నది. ఏమైనా యిటీవలజరిగినట్లు కలకత్తాలో యికమీదటగూడ కల్లోలాలుజరిగినట్లైతే దేశానికే ప్రమాదమవుతుంది. సరిహద్దునవున్న ఆ రాష్ట్ర శాంతిభద్రతల పూచీ కేంద్రప్రభుత్వమైనా వహించడంఅవసరం. లేకపోతే అరాచకం యితర రాష్ట్రాలకు, నగరాలకు వ్యాపించకపోయే ప్రమాదంగూడా లేకపోలేదు. కాంగ్రెస్‌లో చీలికలుంటే తర్వాత తేల్చుకుందాం, ముందు రాష్ట్రంలో ప్రశాంతతచేకూర్చండి- నెహ్రూజీ యీ ప్రయాణం విజయవంతం కావలెను. [6-7-49]


# భరతనాట్యము

## ఆంధ్రదేశ ప్రఖ్యాత బాలనర్తకి

### కుమారి శ్యామా కౌండిన్యచే

(కావలి డిప్యూటీ కలెక్టరు శ్రీ యు. వెంకటేశ్వర్లు బి. ఏ. గారి కుమార్తె)

శ్రీ నటరాజరామకృష్ణ (భారతీయ నృత్యనికేతన్ — నెల్లూరు) గారి శిష్యురాలు.

యునైటెడ్ నేషన్సు అప్పీలు ఫర్ చిల్డ్రన్సు ఫండు సహాయార్థం.

★

8-7-49 సా॥ 6-30 కు కావలి

10-7-49 ,, 6-30 ,, వెంకటగిరి

12-7-49 ,, 6-30 ,, గూడూరు

15-7-49 ,, 6-30 ,, సూళ్లూరుపేట

18-7-49 ,, 6-30 ,, నెల్లూరు

21-7-49 ,, 6-30 ,, కందుకూరు.

★



ఆర్.యస్. మలయప్పన్ గారి సతి—ప్రెసిడెంటు.

రావుసాహెబు సి. సుబ్బయ్యశెట్టి — సెక్రెటరి,

యు. యన్. ఏ. ఫండు కమిటీ,


## చందాలివ్వని పెద్దలు

శ్రీ చెన్నూరు రామచంద్రయ్యగారు

వెల్లటూరు — చెన్నూరుపోస్టు

అయ్యా!

పత్రిక పంపమని చందాకు మమ్ముల వెతలు పెట్టడం భావ్యంగాదు. చందా మొత్తం రు 3-2-0 యివ్వలేకున్నారా? కాదు నిరాదరణ. ఆమొత్తం కోసం 4 కార్డులు. 3 వి. పి. లు, యిదిగాక స్వయంగా అడగడం యిన్ని కావాలనా? తాము యివ్వాలనుకుంటే.

అంత మంచిపని గాదు. దయచేసి యింతకన్నా పంపండి

—పత్రికాధికారి.

## పెట్టర్
### ఇంజన్లు
**5 & 10 హార్సు పవరుగలవి**

## కిర్లోస్కారు
### నీళ్ల పంపులు
**3 & 4 అంగుళముల సైజులు**

మావద్ద దొరకును

★

## యునైటెడ్ సేల్సుకార్పొరేషన్
[ ఆటోమొబైల్ బిల్డింగ్సు ]

రంగనాయకులపేట

నెల్లూరు.


# ఆంధ్రజాతీయ ప్రార్థనాగీతం

రచన : శంకరంబాడి సుందరాచారి.

★★★

జోహార్! జోహార్! జోహార్!
జోహార్! మహాంధ్ర జననీ! జోహార్!
జయ! జయ! త్రిలింగ జననీ! జోహార్!

నీ మృదుపద విన్యాస కేళికా
ఘల్లుల ముఖరిత నూపురరవళి
తుంగభద్ర గోదావరి కృష్ణా
పెన్నా గానము జననీ!
హంపి అజంతా శిల్ప విశారద
విశాలనయన జననీ! జోహార్!

తేనెలొలుకునీ పలుకు తెనుగులో
తొణికిసలాడెను అమృత వాహినుల
ముగ్ధభారతిని మించి తేల్చితివి
దివ్యము నీ ఘన గాథా
మధుర మధుర కవితా మధుసరసిని
నీ జలకేళిక గాదా! జోహార్!

"ఆంధ్రుడను నేను; నాది యీ
ఆంధ్రసీమ;
ఆంధ్రసీమకే నాజన్మ అర్పితమ్ము:"

శాలివాహనుల క్షాత్రరేఖలో
కృష్ణరాయల త్రిలింగ భూజలో
యుగంధరుని మేధ శ్యేముషిలో
ధణ ధణ ధణ ధణ నీ జయదుందుభి
గణ గణ గణ గణ శాంతి ఘంటికా
మ్రోగుచున్నదో జననీ
మంగళదాయక నవపద పూజా
హారింపలేనా మాతా! జననీ!

శుభమస్తుమాం, విజయోస్తుమాం,
శాంతిరస్తుమాం
సర్వేజనా స్సుఖినోభవంతు
లోకాస్సమస్తా స్సుఖినోభవంతు

జోహార్! మహాంధ్రజననీ! జోహార్!
జయ! జయ! త్రిలింగజననీ! జోహార్
జోహార్- జోహార్ జోహార్!

## కవులుకు యివ్వబడును

★

రాపూరుతాలూకా, పెనుమళ్లపాడు గ్రామ మజరా, వేలుపూరు గ్రామంలో, నాకు హక్కు అనుభవంగల, మెట్ట రు 300 ల పన్ను దాఖలా యు 17–74 ట్ల భూమిలో, మైకాతీసుకొనుటకు కౌలుకు యివ్వబడును. ఈభూమి ఒకే హోల్ లాటుగావున్నది. చిల్లరగగాని, మొత్తముగగాని యివ్వబడును. యీప్లాటు 'శకుదుర్గ'కనక తూర్పు గాను, 'యూక్' మైన్ కు ఉత్తరముగాను, 'గోపాల కృష్ణ' కనక పడమరగాను వున్నది. కలదుకువారు భూమిని చూచుకొని, తక్కినవివరములకు నాతో సంప్రతించవచ్చును.

గడ్డం సుబ్బరామరెడ్డి.
డోర్ నెం 227 వ
కాపువీధి — నెల్లూరు.

## బందరు డి॥ ము॥ కోర్టులో.
### O. S. No. 110 of 1949

గాదంశెట్టి పోలవెంకటసుబ్బమ్మ —వాది.
అప్పుల సుబ్బమ్మవగైరాలు —ప్రతివాదులు.

యీనెంబరులో 1.వ ప్రతివాదిఅయిన అప్పుల సుబ్బమ్మకు దావానోటీసు పబ్లికేషన్ నిమిత్తము తే 26–7–1949 దికివాయిదా అయివున్నది. గాన ఆరోజువుదయం 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనియెడల పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియచేయడమయినది.

—కొన్నలగడ్డ శ్రీరామచంద్రయ్య
ప్లీడరు

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
### E. P. 906 of 48 O. S. 423 of 45

వాకచర్ల వీరయ్య ... —వాది.
ఆనం రంగారెడ్డి, కాకర్లవారివీధి - నెల్లూరు
—ప్రతివాది.

ప్రతివాదికి ఇందువల్ల తెలియచేయునదేమనగా:-
వాది యీ నెంబర్ను పొందబడిన డిక్రీనిబట్టి నితాలూకు జప్తికాబడినస్థిరాస్తి యొక్క వేలంషరతులు నిర్ణయించుటకు తే 20–7–49 దికి వాయిదా వేయబడియున్నది. గనుక నీకు తెలుపడమైనది.

నెల్లూరు రామకృష్ణయ్య,
వాదిప్లీడరు.




### గూడూరు

మద్యనిషేధమంత్రి శ్రీ నీలంసంజీవిరెడ్డిగారు గత 27 తేదీ వెంకటాగిరిచెట్టి పార్కులో పుస్తక భాండాగారం, పఠనాలయాన్ని ప్రారంభించిరి. పంచాయితీబోర్డుతరఫున అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డిగారు సన్మానపత్రిం సమర్పిస్తూ విద్యార్థుల ఆటస్థలకార్యమునకు 1791 సర్వేభూమియందలి 1½ ఎకరాలు యిప్పించుటకు ప్రభుత్వం సాయపడాలని, రైల్వేలైను సమీపంలో 25 యిండ్లు నిర్మించుటకు వృత్తి ఏర్పాటు చేయవలసిందని కోరిరి. మంత్రిగారు పఠనమందిర ప్రాముఖ్యతనుగూర్చి వుపన్యసించి బోర్డువారికోరిక తీర్చదమని చెప్పిరి. కలెక్టరు మలయప్పన్, మద్యనిషేధ పెద్దఉద్యోగులు, పబ్లికెలక్షను పెండలగువారంతా యీ కార్యక్రమములో పాల్గొనిరి.

— ఓ. వి.

### ఉదయగిరి

పది, పన్నెండు సంవత్సరాలనుండి ఒకే చోటున్న పాత పంచాయితీలను కదలించక, క్రొత్తవారిని యిష్టమొచ్చినట్లు డిప్యూటీ యిన్స్పెక్టరు బదిలీ చేయించారని వదంతి. ఇందులో ఏదో చిదంబరరహస్యముండని తాలూకాఅంతా అంటోంది. జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు చిత్తగిస్తే బాగుంటుంది.

—తా.కా.కా.

### దామరమడుగు

మాలమాదిగలమధ్య వివాదాలున్నవి. మొదట ఒకరివీధిలో ఒకరు పోవుటకు ఒప్పుకొనలేదు. వీనిలో కొందరు గ్రామస్థులకుకూడా జోక్య మున్నట్లు ప్రకారు. హరిజన్ డే సందర్భంలో మలయప్పన్, బొమ్మా శేషురెడ్డిగారలు వారిద్దరిని కలిపారట. బావులలో నీళ్లుత్రాగుటకు పెందలను కార్యక్రమంగూడా జరిగిపోయినది. —ఓ.వి.

### నరసింహులకొండ

30 తేదీ హరిజనప్రవేశం కలెక్టరధ్యక్షతన జయప్రదంగా జరిగిపోయింది.

తాసిల్దారు నారాయణరావుగారి కృషితో జరిగిన సహపంక్తి భోజనంలో 100 మంది పాల్గొనిరి.

—ఓ. వి.


## 10-7-49 నుండి 2-వ వారం నెల్లూరు మణీటాకీసులో

పాండురంగనిమీద భక్తి పారవశ్యంతో కుమారుని మట్టిలో తొక్కివేస్తాడు
తన చేతులుసైతం తెగ్గొట్టుకుంటాడు — గోరాకుంభర్!
అహ హా! అద్భుతాలు కళ్ల చెదరిపోతవి.

జెమినీవారి భక్తిరసపూరిత చిత్రరాజము

# చక్రధారి

నాగయ్య ★ పుష్పవల్లి ★ సూర్యప్రభ ★ నారాయణరావు


Printer Publisher & Managing Editor N. Y. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore